www.bhadradrinews.com

భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily



హైదరాబాద్ సంపుటి: 05 సంచిక: 296 మంగళవారం 24-11-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు: 05 వెల : 5



తుమ్మల శాఖలోనే అవినీతి తిమింగలాలు

అపర భగీరథునికే అంతు చిక్కకుండా అన్యాయాలు

అపర భగీరథుడు అభివృద్ధి ప్రదాతగా పేరు ఉన్న వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు శాఖలో అవినీతి తిమింగలాలు పెట్రే రేగుతున్నాయి. ములుగు ఏజెన్సీలో ఇసుక అక్రమాల వెనక వ్యవసాయ శాఖ పెద్దన్న పాత్ర పోషించడం విశేషం. పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు సంబంధించిన ప్రక్రియలో వ్యవసాయ శాఖ పాత్ర కీలకమైన నేపథ్యంలో దాని ఆసరాగా తీసుకొని కొందరు అవినీతిపరులైన వ్యవసాయ శాఖ అధికారులు అమ్యామ్యాలకు అలవాటు పడి తప్పుడు నివేదికలు ఇచ్చేస్తున్నారు. ఇసుక మాఫియా కనుకూలంగా కనీస పరిజ్ఞానం లేకుండా పరిశీలన లేకుండా పట్టా భూములు ఇసుక తవ్వకాలకు సంబంధించి వ్యవసాయ శాఖ తరపున ఇచ్చే అనుమతుల కోసం నిజాయితీని నైతిక విలువలను తాకట్టు పెట్టేస్తున్నారు

భద్రాద్రి న్యూస్ స్పెషల్ ఫోకస్

దొంగ పట్టా భూముల్లో సిరులు పండిస్తామంటున్న వ్యవసాయ శాఖ

50 ఏళ్ల క్రితం నదీ గర్భంలో కలిసిన భూములు

ఫేక్ రికార్డులు సృష్టించి పట్టాలు

కనీస పరిశీలన లేకుండా వ్యవసాయ శాఖ ప్రగల్భాలు

నడి గోదారిలో భూములు ఉన్నాయంటూ అనుమతులు..

లేని భూముల్లో పంటలెలా పండిస్తారో మరి..?

పట్టా ఇసుక తొలగింపుల్లో తొలి అక్రమార్కులు వారే

నదీ గర్భంలో పొలాలు ఉన్నాయంటే కనీసం ఆలోచించరా..?

పోనీ ఇసుక తోలిన ఒక్క పట్టా భూమిలోనైనా పంట పండించారా...?

తవ్వినచోటే తవ్వుతూ పోతున్నారు

అధికారులు పర్మిషన్ ఇచ్చేస్తున్నారు..

ఏకంగా కలెక్టర్ నే తప్పుదోవ పట్టిస్తున్న ములుగు అధికారులు

క్రీడా మైదానమే విజయాలకు తొలి మెట్టు

- ప్రతిభకు ప్రోత్సాహం.. క్రీడాకారులకు భరోసా
- బాల్ బ్యాడ్మింటన్‌తో భవిష్యత్ ఛాంపియన్లకు బాటలు!
- క్రీడా స్ఫూర్తితో ఉన్నత శిఖరాలకు యువత
- గ్రామీణ క్రీడా ప్రతిభకు రాష్ట్ర స్థాయి వేదిక
- గ్రామీణ క్రీడాకారులు తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలి
- క్రీడలతో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి
- కమలాపూర్‌లో 71వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఘనంగా ప్రారంభం



3

ఇందిరమ్మ కుటుంబ జీవితే భీమాతో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

- 7, 9, 12వ డివిజన్లలో భీమా నమోదు కేంద్రాలను పరిశీలించిన సుడా చైర్మన్ దుర్గ ప్రసాద్, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా
- లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, పెన్షన్ పత్రాల పంపిణీ


5

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు అన్యాయమా?

- సీతారామ నీళ్లు తరలిస్తూ.. మారెళ్లపాడును ఎండబెడతారా?
- మారెళ్లపాడు మోటార్లు వెంటనే ఆన్ చేయాలి -- లేదంటే రైతులతో కలిసి సీతారామ పంప్‌హౌస్‌ను ముట్టడిస్తాం!
- స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారికి మండలానికి జరుగుతున్న అన్యాయం కనపడట్లేదా...?
- అశ్వాపురం మండల BRS పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్


6



తుమ్మల శాఖలోనే అవినీతి తిమింగలాలు

అపర భగీరథునికే అంతు చిక్కకుండా అన్యాయాలు

అపర భగీరథుడు అభివృద్ధి ప్రదాతగా పేరు ఉన్న వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు శాఖలో అవినీతి తిమింగలాలు పెట్రే రేగుతున్నాయి. ములుగు ఏజెన్సీలో ఇసుక అక్రమాల వెనక వ్యవసాయ శాఖ పెద్దన్న పాత్ర పోషించడం విశేషం. పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు సంబంధించిన ప్రక్రియలో వ్యవసాయ శాఖ పాత్ర కీలకమైన నేపథ్యంలో దాని ఆసరాగా తీసుకొని కొందరు అవినీతిపరులైన వ్యవసాయ శాఖ అధికారులు ఆమ్యామ్యాలకు అలవాటు పడి తప్పుడు నివేదికలు ఇచ్చేస్తున్నారు. ఇసుక మాఫియా కనుకూలంగా కనీస పరిజ్ఞానం లేకుండా పరిశీలన లేకుండా పట్టా భూములు ఇసుక తవ్వకాలకు సంబంధించి వ్యవసాయ శాఖ తరపున ఇచ్చే అనుమతుల కోసం నిజాయితీని నైతిక విలువలను తాకట్టు పెట్టేస్తున్నారు

భద్రాద్రి న్యూస్ స్పెషల్ ఫోకస్

దొంగ పట్టా భూముల్లో సిరులు పండిస్తామంటున్న వ్యవసాయ శాఖ

50 ఏళ్ల క్రితం నదీ గర్భంలో కలిసిన భూములు

ఫేక్ రికార్డులు సృష్టించి పట్టాలు

కనీస పరిశీలన లేకుండా వ్యవసాయ శాఖ ప్రగల్భాలు

నడి గోదారిలో భూములు ఉన్నాయంటూ అనుమతులు..

లేని భూముల్లో పంటలెలా పండిస్తారో మరి..?

పట్టా ఇసుక తొలగింపుల్లో తొలి అక్రమార్కులు వారే

నదీ గర్భంలో పొలాలు ఉన్నాయంటే కనీసం ఆలోచించరా..?

పోనీ ఇసుక తోలిన ఒక్క పట్టా భూమిలోనైనా పంట పండించారా...?

తవ్వినచోటే తవ్వుతూ పోతున్నారు

అధికారులు పర్మిషన్ ఇచ్చేస్తున్నారు..

ఏకంగా కలెక్టర్ నే తప్పుదోవ పట్టిస్తున్న ములుగు అధికారులు

పట్టా భూముల్లో ఇసుక తవ్వకాల వ్యవహారంలో వ్యవసాయ శాఖ తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ములుగు జిల్లాలో పట్టా భూముల్లో ఇసుకను తొలగించేందుకుగాను ఇస్తున్న అనుమతుల ప్రక్రియలో అనేక అక్రమాలు ఉన్నాయనే ఆరోపణలు నేపథ్యంలో వ్యవసాయ శాఖ పాత్ర అనైతికంగా ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. గోదావరి ముంపు కారణంగా వ్యవసాయ భూముల్లో ఇసుక మేటలు వేసినప్పుడు ఆ ఇసుకను తొలగించి తిరిగి ఆ వ్యవసాయ భూములను సాగులోకి తెచ్చే లక్ష్యంతో పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం అనుమతులు ఇస్తుంది. దీన్ని ఆసరాగా చేసుకుని ఇసుక మాఫియా ములుగు జిల్లాలో ఫేక్ పట్టాలను సృష్టించి పట్టా భూముల నుండి ఇసుకను తరలిస్తున్నారు. గోదావరి నది గర్భంలో పట్టా భూములు ఉన్నట్లుగా తప్పుడు రికార్డు సృష్టించి పట్టాలు పొంది ఇసుక తవ్వకాలకు అనుమతులు పొందుతున్న వ్యవహారాలపై అనేక విమర్శలు వస్తున్నాయి. ఇప్పుడు 50 ఏళ్ల క్రితమే గోదావరి ఒడ్డున ఉండే లంక భూములు భారీ వరదల కారణంగా ముంపుకు గురై కోతకు గురై ప్రస్తుతం గోదావరి నదీ గర్భంలో ఉన్నాయి. అయితే ఆయా భూములకు రెవెన్యూ రికార్డుల పరంగా ఎలాంటి అధికారాలు లేనప్పటికీ ఇసుక మాఫియా దొడ్డి దారిలో అవినీతి అధికారుల ద్వారా అక్రమ పట్టాలు పొంది అందులోంచి కోట్లు విలువ చేసే ఇసుక వ్యాపారాలను సాగిస్తున్నారు. అయితే ఇసుక మేటలు వేసిన పట్టా భూముల నుండి ఇసుకను తొలగిస్తే సాగుకు అనుకూలంగా మారుతుందనే విషయాన్ని ధ్రువీకరించాల్సిన వ్యవసాయ శాఖ గోదావరి నది మధ్యలో ఉన్న భూముల్లో సైతం పట్టా భూములు ఉన్నాయని అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తుంటే వ్యవసాయ శాఖ కనీస ఆలోచన చేయకుండా మాఫియాకు అనుకూలంగా అనుమతులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. ఈ అనుమతుల ప్రక్రియకు అనుకూలంగా వ్యవహరించిన వ్యవసాయ శాఖలోని అవినీతిపరులకు ఇసుక కాంట్రాక్టర్ నుండి లక్షల్లో ముడుపులు ముడుతున్నాయని ప్రచారం సాగుతోంది. నదీ గర్భంలో పట్టా భూములు ఉన్నట్లుగా మాఫియా అనుమతుల కోసం ప్రయత్నిస్తే కనీసం వ్యవసాయ శాఖ ఎలాంటి ఆలోచన లేకుండా వారికి సహకరించడం వెనక ఎన్నో అనుమానాలు ఉన్నాయి గోదావరి మధ్యలో ఉండే పట్టా భూములు



ఇసుక తొలగిస్తే మరుసటి ఏ డాది కూడా మళ్లీ గోదావరి వస్తే అవి మునుగుతాయనే విషయం వ్యవసాయ శాఖకు తెలియదా..? అనే ప్రశ్నకు ఆ శాఖ సమాధానం చెప్పాలి. ఒకసారి పట్టా భూమి నుండి ఇసుక తీశాక ఆ భూములను వ్యవసాయానికి ఉపయోగించాల్సి ఉండగా తర్వాతే దాదాపు సైతం ఆ భూముల నుండి తిరిగి ఇసుక తరలింపుకు అనుమతులు పొందుతూ ఏడాదికేడాది కోట్లాది రూపాయలను దండుకునే పనిలో మాఫియా పడింది. సాగే చేయలేని ఖచ్చితంగా సాగుకు అనుకూలం లేని భూముల్లో ఇసుక తవ్వకాలకు అనుకూలంగా వ్యవసాయ శాఖ అధికారులు అనుమతులు ఇవ్వడం వెనక లక్షల్లో ముడుపులు చేతులు మారాయనే వాస్తవిక చర్చలకు అనుగుణంగా ఆ శాఖ తీరు ఉంది.

కలెక్టర్ పట్టించుకునే పరిస్థితి లేనట్లుంది

ములుగు జిల్లాలో పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు సంబంధించి వస్తున్న ఆరోపణలపై జిల్లా కలెక్టర్ పట్టించుకునే పరిస్థితి అనుకూల వాతావరణం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇసుక రీచ్ ల మంజూరికి సంబంధించి అనుమతుల ప్రక్రియలో జిల్లా కలెక్టర్ నిక్కచ్చిగా ఉండే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ మాఫియా ఒక్క అడుగు ముందుకు వేసి రాజకీయ ఒత్తిళ్ళను తీసుకొస్తుందని ఆరోపణలు ఉన్నాయి. ములుగు జిల్లాలో అనేక ఇసుక రీచ్ ల స్థితిగతులపై పాలనాధికారికి తీవ్ర అసంతృప్తి ఉన్నప్పటికీ రాజకీయ ఒత్తిళ్ళు నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పట్టా భూముల్లో ఇసుక తరలింపుకు అనుమతులు ఇచ్చే వ్యవహారం మాత్రం ప్రజల్లో రెవెన్యూ శాఖ ఉన్నత స్థాయిపై చులకన భావం ఏర్పడేలా చేస్తుంది.

గోదావరి నది గర్భంలో పట్టా భూములు ఉన్నాయంటూ ఇసుక తరలింపుకు అనుమతులు పొందిన మాఫియా ప్రతి ఏడాది తీసిన చోటే తీస్తూ ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తోంది. అడ్డగోలు పద్ధతిలో ఇసుక రీచ్ లను స్వాధీనం చేసుకుంటూ బినామీ వ్యాపారులు చేస్తున్న అరాచకంపై జిల్లా కలెక్టర్ స్థాయి అధికారి కూడా ఏమీ చేయలేకపోవడం నిజంగా విచారకరమే.

క్రీడా మైదానమే విజయాలకు తొలి మెట్టు

- ప్రతిభకు ప్రోత్సాహం.. క్రీడాకారులకు భరోసా
- బాల్ బ్యాడ్మింటన్‌తో భవిష్యత్ ఛాంపియన్లకు బాటలు!
- క్రీడా స్ఫూర్తితో ఉన్నత శిఖరాలకు యువత
- గ్రామీణ క్రీడా ప్రతిభకు రాష్ట్ర స్థాయి వేదిక
- గ్రామీణ క్రీడాకారులు తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలి
- క్రీడలతో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి
- కమలాపూర్‌లో 71వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఘనంగా ప్రారంభం

కమలాపూర్, నవంబర్ 23 (భద్రాద్రిన్యూస్):-



గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వాలు, క్రీడా సంస్థలు కల్పిస్తున్న అవకాశాలను యువ క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. సోమవారం కమలాపూర్‌లోని ఎంజేపీ బాలుర పాఠశాల వసతి గృహంలో ఈటెల మల్లయ్య-వెంకటమ్మ మెమోరియల్ ఛాంపియన్‌షిప్ తెలంగాణ రాష్ట్ర 71వ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కమలాపురం బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ నిర్వహిస్తున్న

ఈ కార్యక్రమానికి కమలాపూర్ మండల బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షుడు పబ్బు సతీష్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఏసీపీ పింగళి ప్రతాప రెడ్డి, విశిష్ట అతిథులుగా ఖేలో ఇండియా క్రీడల నోడల్ అధికారి పవన్, జిల్లా యువజన క్రీడల అధికారి ప్రశాంత్, ప్రత్యేక అతిథులుగా ఆర్గనైజింగ్ అధ్యక్షుడు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బండి కళాధర్, తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో గుండె బాబు, ఆత్మీయ అతిథులుగా ఈటెల సమ్మయ్య, ఈటెల భద్రయ్య, ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి వి.వి.రమణ, ఉపాధ్యక్షుడు దుర్గయ్య, ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, బంగారు రాజయ్య, సిరికొండ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ప్రత్యేక గుర్తింపు
సాధించాలి.. ఏసీపీ ప్రతాపరెడ్డి

బాల్ బ్యాడ్మింటన్ భారతదేశంలో పుట్టిన క్రీడ అని, తమిళనాడులోని తంజావూరులో 1856లో రాజ కుటుంబీకులు ఈ ఆటను ప్రాచుర్యంలోకి తీసుకు వచ్చారని ఏసీపీ పింగళి ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. అనంతరం దక్షిణ భారతదేశమంతటా విస్తరించి గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ఆదరణ పొందిందన్నారు. తక్కువ ఖర్చుతో అందరికీ అందుబాటులో ఉండే క్రీడ కావడంతో గ్రామీణ యువత దీనిపై ఆసక్తి పెంచుకున్నారని తెలిపారు.

బాల్ బ్యాడ్మింటన్‌లో తొమ్మిది సార్లు జాతీయ ఛాంపియన్‌గా నిలిచి, అర్జున అవార్డు సాధించిన పిచ్చయ్య వంటి క్రీడాకారులు తమ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందారని గుర్తుచేశారు. క్రీడాకారులు తమ ఆటతీరుతో, ప్రతిభతో తమకంటూ ప్రత్యేక బ్రాండ్‌ను సృష్టించుకోవాలని సూచించారు.

తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై ఎన్నో ఆశలు, కలలు పెట్టుకున్నారని, ముఖ్యంగా గ్రామీణ, వ్యవసాయ నేపథ్య కుటుంబాలకు చెందిన క్రీడాకారులు వారి ఆశయాలను నెరవేర్చేలా కష్టపడాలని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ మంచి సంస్కారం, క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు.

క్రీడలు నేడు వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా మంచి వృత్తిగా మారాయని, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయని తెలిపారు. ఖేలో ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను గుర్తించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లే అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువులు, క్రీడలు, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, మంచి ఆహారం, తగిన నిద్ర, శారీరక దృఢత్వం విజయానికి కీలకమని అన్నారు. సంకల్పం, కృషి, ఆత్మవిశ్వాసంతో క్రీడాకారులు దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

క్రీడలు మానసిక ప్రశాంతత,
క్రమశిక్షణకు దోహదం.. పవన్

క్రీడలు మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు జీవితంలో ఎదురయ్యే ఒడుదుడుకులను ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని అందిస్తాయని ఖేలో ఇండియా క్రీడల నోడల్ అధికారి పవన్ అన్నారు. క్రీడల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నిర్వాహకులు, కోచ్‌లు, పెద్దలు, క్రీడాభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.

తన చిన్ననాటి రోజుల్లో క్రీడల్లో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నప్పటికీ తగిన వసతులు, ప్రోత్సాహం లేక అవకాశాలు పరిమితంగా ఉండేవని గుర్తుచేశారు. ప్రస్తుత యువతకు క్రీడల్లో పాల్గొనేందుకు మెరుగైన అవకాశాలు, సదుపాయాలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. తాను ఒత్తిడికి గురైన సందర్భాల్లో జాగింగ్ చేయడం లేదా బ్యాడ్మింటన్ ఆడడం ద్వారా మానసిక ప్రశాంతత పొందుతానని, క్రీడలు మానసిక స్పష్టతను అందించడంతో పాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

ప్రతి మండలంలో క్రీడా
వసతుల కల్పనకు కృషి.. ప్రశాంత్

రాబోయే రోజుల్లో క్రీడా మైదానాలు, మినీ స్టేడియాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని జిల్లా యువజన క్రీడల అధికారి ప్రశాంత్ తెలిపారు. కమలాపూర్‌లో క్రీడా మైదానం ఏర్పాటుకు అందుబాటులో ఉన్న స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు సమర్పిస్తే, సంబంధిత అధికారుల సహకారంతో మైదానం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే పరకాలలో మినీ స్టేడియం మంజూరైందని, ఎలుకతుర్తి తదితర ప్రాంతాల్లోనూ క్రీడా వసతుల కల్పనకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

తెలంగాణలో సీఎం కప్ పోటీలకు క్రీడా ప్రాధాన్యత పెరుగుతోందని, క్రీడాకారులకు అందాల్సిన ప్రోత్సాహకాలు, నగదు బహుమతులను నేరుగా వారి ఖాతాల్లో అందించే విధంగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బ్యాడ్మింటన్, లాన్ టెన్నిస్, అథ్లెటిక్స్, స్విమ్మింగ్, హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్ తదితర క్రీడలకు మరింత ప్రాధాన్యత కల్పించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

హనుమకొండలో డిసెంబర్ 18 నుంచి 21 వరకు జరగనున్న ఖేలో ఇండియా అథ్లెటిక్స్ పోటీలను క్రీడాకారులు సందర్శించాలని, అక్కడి అథ్లెట్ల నుంచి వేగం, ఓర్పు, సమన్వయం, శారీరక సామర్థ్యం వంటి అంశాల్లో స్ఫూర్తి పొందాలని సూచించారు. క్రీడల అభివృద్ధికి స్పోర్ట్స్ అథారిటీ తరపున అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

దిండిగల్ జాతీయ పోటీలకు
రాష్ట్ర జట్టు ఎంపిక.. వి.వి.రమణ

71వ అంతర్ జిల్లా జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణకు సహకరించిన కమలాపూర్ నిర్వాహకులు, పాఠశాల యాజమాన్యం, అధ్యక్షులు, ఇతర ప్రముఖులకు తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వి.వి.రమణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని పది జిల్లాల నుంచి బాలురు, బాలికల జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు.

వచ్చే నెల దిండిగల్‌లో జరగనున్న జాతీయ స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఈ ఛాంపియన్‌షిప్ నుంచే రాష్ట్ర జట్టును ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. క్రీడాకారులందరూ క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని ప్రతిభను కనబరచాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారు రాజయ్య, ఆర్. నారాయణ, ఎం.జె.పి స్కూల్ బాయ్స్ ప్రిన్సిపాల్ తాండూరు రవీందర్, ఎం.జె.పి కాలేజీ ప్రిన్సిపాల్ కవితా రెడ్డి, ఎం.జె.పి గర్ల్స్ స్కూల్ ప్రిన్సిపాల్ సౌజన్య, కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్

10 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ,వ్యాయామ ఉపాధ్యాయులు కోచ్ అండ్ మేనేజర్లు పాల్గొన్నారు.







స్థానిక వ్యాపారాల అభివృద్ధితో ఉపాధి అవకాశాలు

- గెలాక్సీ గిఫ్ట్స్ , పూజా స్టోర్స్ ప్రారంభోత్సవంలో ఏఎండీఆర్ ఫౌండేషన్ ఫౌండర్ ఆదిల్

కొత్తగూడెం, నవంబర్ 23 (భద్రాద్రిన్యూస్):-

కొత్తగూడెం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన గెలాక్సీ గిఫ్ట్స్, పూజా స్టోర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన ఏఎండీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆదిల్ మాట్లాడుతూ.. వ్యాపార రంగంలో కొత్తగా అడుగుపెట్టే యువతను ప్రోత్సహించడం అవసరమని పేర్కొన్నారు. స్థానికంగా వ్యాపార సంస్థలు అభివృద్ధి చెందడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందడంతో పాటు మరికొందరికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. వినియోగదారుల నమ్మకాన్ని పొందుతూ నాణ్యమైన వస్తువులు, మెరుగైన సేవలు అందించినప్పుడే వ్యాపారంలో నిలదొక్కుకోవడం సాధ్యమవుతుందని సూచించారు. గెలాక్సీ గిఫ్ట్స్, పూజా స్టోర్స్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి, వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గెలాక్సీ గిఫ్ట్స్, పూజ స్టోర్స్ యాజమాన్యం శ్రీనాథ్ స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ఆహ్వానితులు పాల్గొన్నారు.



ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్‌లో రేజోనెన్స్ విద్యార్థుల పతకాల పంట!

- మూడు స్వర్ణాలు.. నాలుగు రజతాలు.. నాలుగు కాంస్య పతకాలతో సత్తా
- జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన శ్రీనివాసనగర్ రేజోనెన్స్ విద్యార్థులు

ఖమ్మం ప్రతినిధి , నవంబర్ 23 (భద్రాద్రిన్యూస్):

ఖమ్మం నగరంలోని శ్రీనివాసనగర్ రేజోనెన్స్ స్కూల్ విద్యార్థులు ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్-2026 పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పలు పతకాలను సాధించారు. నవంబర్ 22న ఖమ్మంలోని ఉర్దూ షాదీ ఖానాలో నిర్వహించిన ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థులు స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.

ఈ పోటీల్లో మినల్, సాయిచరణ్, మణికంఠ స్వర్ణ పతకాలు సాధించగా, శ్రీజన్ రెడ్డి, విశ్వ, శ్రీకాంత్, సాత్విక్ రజత పతకాలను కైవసం చేసుకున్నారు. అలాగే జీవన్, వేద, అభిలాష్, గగన శ్రీ కాంస్య పతకాలు సాధించి విజయవంతంగా నిలిచారు.

విద్యార్థులు క్రీడా రంగంలో కనబరిచిన ప్రతిభ పట్ల పాఠశాల కరస్పాండెంట్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ నీలిమ అభినందనలు తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను మరింత మెరుగుపరిచేందుకు పాఠశాల ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజేతలను అభినందించారు.



ఎడ్యుక్వెస్ట్ పోటీల్లో శాంతినగర్ విద్యార్థుల విజయకేతనం!

- **ముగ్గురికి ప్రథమ, ద్వితీయ బహుమతులు.. జిల్లా స్థాయి పోటీలకు అర్హత**
- **పాఠశాల శతాబ్ది వేడుకల వేళ విద్యార్థుల ప్రతిభకు ప్రశంసల వెల్లువ**

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 23 (భద్రాద్రిన్యూస్):

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ELTA) ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి పాఠశాలల ఎడ్యుక్వెస్ట్ పోటీలలో ఖమ్మం శాంతినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగురవేశారు. వివిధ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత పొందడం ద్వారా పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.

మండలస్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ, విషయ పరిజ్ఞానం, ఆంగ్ల భాషా నైపుణ్యాలతో ఆకట్టుకుని బహుమతి స్థానాలను కైవసం చేసుకున్నారు.

విజేత విద్యార్థుల వివరాలు:

డి. మధులిక: జూనియర్ ఎడ్యూ టాక్ విభాగంలో ప్రథమ స్థానం సాధించింది.

కె. సాయిరాం: పదో తరగతి విద్యార్థి సీనియర్ ఒలింపియాడ్ విభాగంలో ప్రథమ స్థానం సాధించాడు.

ఎం.డి. సోహనాజ్: సీనియర్ ఎడ్యూ టాక్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించింది.

ఈ ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించడం పాఠశాల విద్యా ప్రగతికి నిదర్శనంగా నిలిచింది. ముఖ్యంగా పాఠశాల శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న చారిత్రాత్మక సందర్భంలో విద్యార్థులు సాధించిన ఈ విజయాలు మరింత ప్రత్యేకతను సంతరించుకున్నాయి.

విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలు, వక్తృత్వ సామర్థ్యం, విషయ పరిజ్ఞానం, పోటీ స్ఫూర్తిని పెంపొందించేందుకు ఎడ్యుక్వెస్ట్ వంటి వేదికలు ఎంతగానో దోహదపడతాయని ప్రధానోపాధ్యాయులు చల్లగాని కృపా బాలానందం పేర్కొన్నారు.

ఈ సందర్భంగా విజేత విద్యార్థులను, వారికి మార్గదర్శకత్వం వహించి పోటీలకు సిద్ధం చేసిన ఆంగ్ల ఉపాధ్యాయులు ఆశాకుమారి, అరుణకుమారి, రాములను ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయిలోనూ ఇదే ఉత్సాహంతో రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల శతాబ్ది ఉత్సవాల వేళ రాష్ట్ర స్థాయిలోనూ శాంతినగర్ పాఠశాల కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



ఆరోగ్యం అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

కొత్తగూడెం (భద్రాద్రిన్యూస్):

ఇటీవల హైదరాబాద్‌లో కాలుకు శస్త్రచికిత్స చేయించుకుని, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సామాజిక ఉద్యమకారుడు, ఆదివాసీ సంఘం జిల్లా నాయకుడు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరుడు పూణెం శ్రీనివాస్ తండ్రి పూణెం లక్ష్మీనర్సయ్యను కొత్తగూడెంకు చెందిన సామాజిక ఉద్యమకారులు పరామర్శించారు.

ఈ సందర్భంగా న్యాయవాది మారపాక రమేష్, బండి విజయభాస్కర్‌లు లక్ష్మీనర్సయ్య నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తవడంతో సంతోషం వ్యక్తం చేస్తూ, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.



గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 2.5 కుంటల స్థలం దానం

- **తండ్రి మడిపల్లి పెద్ద వెంకటేశ్వర్లు పేరిట స్థలం అందజేత**
- **దాత మడిపల్లి నాగమల్లేశ్వరరావుకు గ్రామ సభలో ఘన సన్మానం**

ఖమ్మం ప్రతినిధి ,నవంబర్ 23 (భద్రాద్రిన్యూస్):-



రేపల్లెవాడ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి స్థలం సమకూర్చేందుకు గ్రామానికి చెందిన ఐదవ వార్డు సభ్యుడు మడిపల్లి నాగమల్లేశ్వరరావు ముందుకు వచ్చి 2.5 కుంటల స్థలాన్ని దానం చేశారు. తన తండ్రి మడిపల్లి పెద్ద వెంకటేశ్వర్లు పేరిట ఈ స్థలాన్ని అందజేయడం గ్రామ అభివృద్ధికి ఆయన అందించిన గొప్ప సహకారంగా పలువురు అభినందించారు.

ఈ సందర్భంగా ఆదివారం ఉదయం రేపల్లెవాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మడిపల్లి అంబిక అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు అంశంపై జరిగిన ఈ గ్రామ సభలో మడిపల్లి నాగమల్లేశ్వరరావు స్థలాన్ని దానం చేయడానికి ముందుకు రావడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడిపల్లి అంబిక, యువజన కాంగ్రెస్ నాయకుడు మడిపల్లి రాంప్రసాద్, ఉప సర్పంచ్ బంధం చిన్నకృష్ణ, పాలకవర్గ సభ్యులు వేశాల పద్మావతి, కట్ట తుత్తరయ్య, బంధం నవత, నాగుబండి వెంకటనారాయణ, సామినేని పార్వతి, చేపల సొసైటీ అధ్యక్షుడు మాసిపోయిన రామారావు, గ్రామ పెద్దలు అమరనేని గోపయ్య, ఏటుకూరి మోహన్ రావు, మడిపల్లి చిన్న భాస్కర్, మడిపల్లి కిరణ్ బాబు, బంధం కృష్ణ, మడిపల్లి వెంకటేశ్వర్లు, మడిపల్లి రమేష్, బంధం జానకి రాములు, మడిపల్లి నాగేశ్వరరావు, వేశాల వెంకటేశ్వర్లు, ఎస్.కె. సైదులు, గుగ్గిళ్ల లక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి రామారావు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

- **సంతకాల సేకరణ కార్యక్రమంలో యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు**

ఖమ్మం ప్రతినిధి ,నవంబర్ 23 (భద్రాద్రిన్యూస్):

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి సమాజాన్ని చైతన్య పరిచే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు బీఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆ పార్టీ యువజన విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని అమరవీరుల స్థూపం వద్ద చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని ఆయన సంఘీభావం ప్రకటించారు.

ఈ సందర్భంగా కిషోర్ బాబు మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జర్నలిస్టుల సంక్షేమానికి విశేష కృషి చేశారని గుర్తుచేశారు. జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రత్యేకంగా హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేయించడంతో పాటు, క్యాబినెట్ ఆమోదం పొంది 23 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ అధికారిక ఉత్తర్వులు తీసుకొచ్చారని వివరించారు. జర్నలిస్టుల అభ్యున్నతి, సంక్షేమం పట్ల పువ్వాడ అజయ్ కుమార్ చిత్తశుద్ధితో వ్యవహరించారని పేర్కొన్నారు.

ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వం కేటాయించిన స్థలాల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లకుండా జాప్యం చేస్తోందని ఆరోపించారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నాడు, నేడు, ఎల్లప్పుడూ అండగా నిలిచే నాయకుడు పువ్వాడ అజయ్ కుమార్ అని అన్నారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం చేపడుతున్న పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులు, విలేకరులు, బీఆర్ఎస్ యువజన విభాగం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





పల్లవి వివాహానికి రూ.27 వేల ఆర్థిక సాయం

- **పొదిల రవికుమార్ పిలుపుతో స్పందించిన మున్నూరుకాపు సంఘం నాయకులు**
- **పేద కుటుంబానికి అండగా నిలిచి పెళ్లి కుమార్తె తల్లికి నగదు అందజేత**

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 23 (భద్రాద్రిన్యూస్):

ఖమ్మం నగరం 3 టౌన్ పరిధిలోని పిల్లి చిన్ని కృష్ణ తోట ప్రాంతంలో నివాసం ఉంటున్న వానికర్ల సమ్మయ్య-సునీత దంపతుల చిన్న కుమార్తె పల్లవి వివాహం ఈ నెల 25న జరగనున్న నేపథ్యంలో, నిరుపేద కుటుంబానికి మున్నూరుకాపు సంఘం నాయకులు రూ.27 వేల ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.

ఆర్థిక ఇబ్బందులతో వివాహ ఖర్చులను భరించలేని పరిస్థితిలో ఉన్న సమ్మయ్య-సునీత దంపతులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మున్నూరుకాపు సంఘం గౌరవ సలహాదారు పొదిల రవికుమార్‌ను ఆశ్రయించారు. దీంతో ఆయన పిలుపునకు స్పందించిన సంఘం నాయకులు, ప్రతినిధులు ముందుకు వచ్చి రూ.27 వేల మొత్తాన్ని సమకూర్చారు.

ఖమ్మం నగర మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షుడు బొమ్మిశెట్టి రమేష్, ఖమ్మం జిల్లా యువజన అధ్యక్షుడు తోట రమేష్, ఖమ్మం నగర యువజన అధ్యక్షుడు సుంకర చిరంజీవి, నగర కార్యదర్శి వాకాటి రమేష్, ఖమ్మం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు హారికా నాయుడు తదితరులు సమకూర్చిన నగదును పొదిల రవికుమార్ చేతుల మీదుగా పెళ్లి కుమార్తె తల్లి సునీతకు అందజేశారు.

ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపిన సమ్మయ్య-సునీత దంపతులు, తమలాంటి పేద కుటుంబాలకు మున్నూరుకాపు సంఘం తరఫున అందిస్తున్న సహాయ సహకారాలను జీవితాంతం మరువలేమని ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుతోట రాజశేఖర్, సంఘం కార్యవర్గ సభ్యుడు చౌడం నరసింహారావు, గన్నోజు గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.



వైరాలో ఘనంగా డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

- **స్వేరోస్, ఆర్.ఎస్.పి. కోర్ టీం, భీమ్ వారియర్స్ ఆధ్వర్యంలో సంబరాలు**
- **అక్షరం.. ఆరోగ్యం.. ఆర్థికం.. ఆత్మగౌరవం ఆశయాలకు సంఘీభావం**

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 23 (భద్రాద్రిన్యూస్):





బడుగు, బలహీన వర్గాల విద్యా, సామాజిక అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న మాజీ ఐపీఎస్ అధికారి, మాజీ గురుకులాల కార్యదర్శి, స్వేరోస్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఖమ్మం జిల్లాలోని వైరా నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్వేరోస్, ఆర్.ఎస్.పి. కోర్ టీం, భీమ్ వారియర్స్ ఆధ్వర్యంలో కామిశెట్టి కళ్యాణ మండపంలో జరిగిన ఈ వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వక్తలు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ స్వేరోస్ నెట్‌వర్క్ ద్వారా సమాజంలో విద్యా, సామాజిక రంగాల్లో తీసుకొస్తున్న మార్పులను కొనియాడారు. గురుకుల విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చేందుకు ఆయన చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చేస్తున్న కృషి, ప్రజల పక్షాన నిలుస్తూ సాగిస్తున్న సామాజిక ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం అనే నాలుగు ప్రధాన లక్ష్యాలతో సమాజంలో విద్యా చైతన్యం, సామాజిక స్పృహను పెంపొందించేందుకు డాక్టర్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న కృషి ఆదర్శనీయమని అన్నారు. భవిష్యత్తులో గొప్ప సంస్కరణకర్తగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ సామాజిక చైతన్య కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ విద్యావేత్త, బీఆర్ఎస్ నాయకుడు ఆర్. జె.సి. కృష్ణ, చిలకా చిన్నకోటయ్య, బమ్మెర రామ్మూర్తి, అప్పం సురేష్, మాదిగ దండోరా నాయకుడు కొరిపల్లి శ్రీను తదితరులు ప్రసంగించారు. వివిధ మండలాల నుంచి విచ్చేసిన నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

ఈ సందర్భంగా స్వేరోస్ కుటుంబ సభ్యులుగా, బహుజన ఉద్యమ శక్తులుగా ఐక్యంగా పనిచేస్తూ విద్యా, సామాజిక, ఆర్థిక రంగాల్లో సమానత్వ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. జన్మదిన వేడుకలు కేవలం సంబరాలకే పరిమితం కాకుండా ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే సామాజిక బాధ్యతకు నాంది కావాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఉదయ్ స్వేరో, పృథ్వి స్వేరో, శ్రీనాథ్ స్వేరో, బి.వి. స్వేరో, శ్రీకాంత్ స్వేరో, శరత్ స్వేరో, నారాయణ స్వేరో, మహేష్ స్వేరో, ప్రవీణ్ కుమార్ స్వేరో, సాయి కుమార్ స్వేరో, గణేష్ స్వేరో, దుర్గాప్రసాద్ స్వేరో, అన్వర్, రాంబాబు తదితరులతో పాటు స్వేరోస్, భీమ్ వారియర్స్, వివిధ ఉద్యమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌కు నలుగురు ప్రొబేషనరీ డీఎస్పీల కేటాయింపు

- **జిల్లా స్థాయి ప్రాక్టికల్ శిక్షణలో భాగంగా బాధ్యతలు స్వీకరణ**
- **పోలీసు శాఖ పనితీరు, క్షేత్రస్థాయి విధులు, శాంతిభద్రతలు, నేర నియంత్రణపై శిక్షణ**

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 23 (భద్రాద్రిన్యూస్):

తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి ప్రాక్టికల్ శిక్షణలో భాగంగా నలుగురు ప్రొబేషనరీ డిప్యూటీ సూపరింటెండెంట్స్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)లను ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌కు కేటాయించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.

ఈ మేరకు సోమవారం ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌ను కలిసి నలుగురు ప్రొబేషనరీ డీఎస్పీలు రిపోర్ట్ చేశారు. సపావత్ దశరథ్, బోయినపల్లి ప్రణయ్ సాయి, వంగా అక్షయ్ కుమార్ రెడ్డి, అఖిలజా రెడ్డి అఖెల్లి నవంబర్ 23 నుంచి ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్దేశిత శిక్షణ కార్యక్రమం ప్రకారం జిల్లా స్థాయి ప్రాక్టికల్ శిక్షణ పొందనున్నారు.

శిక్షణలో భాగంగా పోలీస్ శాఖ పనితీరు, క్షేత్రస్థాయి విధుల నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యక్ష అనుభవాన్ని పొందనున్నారు. పోలీసు వ్యవస్థలో విధుల నిర్వహణ, ప్రజలకు పోలీసుల సేవలు అందించే విధానాలపై క్షేత్రస్థాయిలో అవగాహన పెంపొందించుకునేందుకు ఈ శిక్షణ దోహదపడనుంది.



ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమాతో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

- **7, 9, 12వ డివిజన్లలో భీమా నమోదు కేంద్రాలను పరిశీలించిన సుడా చైర్మన్ దుర్గ ప్రసాద్, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా**
- **లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, పెన్షన్ పత్రాల పంపిణీ**

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 23 (భద్రాద్రిన్యూస్):



ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత, భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమం ఆపద సమయంలో కుటుంబాలకు అండగా నిలుస్తుందని వారు తెలిపారు.సోమవారం ఖమ్మం నగరంలోని 7వ, 9వ, 12వ డివిజన్లలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా నమోదు కేంద్రాలను ఇరువురు చైర్మన్లు సందర్శించి, లబ్ధిదారుల వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, కుటుంబాల సంక్షేమానికి తోడ్పడే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు.

అనంతరం ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు డివిజన్లలో అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, పెన్షన్ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సౌజన్య, సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ కామర్తపు మురళి, సేవాదళ్ అధ్యక్షుడు గౌస్, పాలకుర్తి నాగేశ్వరరావు, చంద్ర శశి, తాళ్లూరి వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు చింతల ఉపేందర్, రవికుమార్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, సంబంధిత వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శత వసంతాల విద్యావేత్త చుక్కా రామయ్యకు త్రివేణి డైరెక్టర్ ఘన సత్కారం

- **'ఐఐటీ రామయ్య'కు 100వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి శాలువాతో సత్కరించి పాదాభివందనం.. మధుర జ్ఞాపకాల ఫోటో ఫ్రేమ్ అందజేత**

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 23 (భద్రాద్రిన్యూస్):

ప్రముఖ విద్యావేత్త, 'ఐఐటీ రామయ్య'గా దేశవ్యాప్తంగా సుపరిచితులైన చుక్కా రామయ్య 100వ జన్మదినాన్ని పురస్కరించుకుని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఆయనను నేరుగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చుక్కా రామయ్యను శాలువాతో ఘనంగా సత్కరించి, పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు.

త్రివేణి విద్యాసంస్థల కార్యక్రమాల్లో గతంలో చుక్కా రామయ్య పాల్గొన్న సందర్భాల మధుర జ్ఞాపకాలను సమీకరించి రూపొందించిన ప్రత్యేక ఫోటో ఫ్రేమ్‌ను 'త్రివేణి విద్యాసంస్థలకు మరువలేని.. మరపురాని.. ఆచార్య వరేణ్యులు' అనే సందేశంతో జ్ఞాపికగా అందజేశారు.

ఈ సందర్భంగా డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, విద్యారంగానికి చుక్కా రామయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని, ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శిగా నిలిచి, ఐఐటీ విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో యువతలో స్ఫూర్తిని నింపారని కొనియాడారు. విద్యార్థుల ఉన్నతికి, విద్యారంగ అభివృద్ధికి ఆయన అందించిన మార్గదర్శకత్వం ఎంతో విలువైనదని పేర్కొన్నారు.

త్రివేణి విద్యాసంస్థల ప్రగతిలో చుక్కా రామయ్య ప్రోత్సాహం, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఆకాంక్షిస్తూ, భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్లకు మించి సంపూర్ణ ఆయురారోగ్యాలు, ఆనందాన్ని ప్రసాదించాలని డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి ప్రార్థించారు.



ప్రజాదివాస్‌లో 20 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన సీపీ సునీల్ దత్

- **ఫిర్యాదులపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలి**
- **సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు.. అధికారులకు పోలీస్ కమిషనర్ ఆదేశాలు**

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 23 (భద్రాద్రిన్యూస్):



ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ 20 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా భూ వివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, భార్యాభర్తల మధ్య వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులను బాధితులు పోలీస్ కమిషనర్‌కు అందజేశారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన సీపీ, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చట్టపరిధిలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక వివాదాలు, భూ తగాదాల విషయంలో ఫిర్యాదుల స్వభావాన్ని బట్టి చట్టప్రకారం స్పందించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. పోలీస్ శాఖపై ప్రజలకు నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలని, ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత పాటిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు అన్యాయమా?

- **సీతారామ నీళ్లు తరలిస్తూ.. మారెళ్లపాడును ఎండబెడతారా?**
- **మారెళ్లపాడు మోటార్లు వెంటనే ఆన్ చేయాలి -- లేదంటే రైతులతో కలిసి సీతారామ పంప్‌హౌస్‌ను ముట్టడిస్తాం!**
- **స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారికి మండలానికి జరుగుతున్న అన్యాయం కనపడట్లేదా...?**
- **అశ్వాపురం మండల BRS పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్**

మణుగూరు. నవంబర్ 23 (భద్రాద్రిన్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని సీతారామ ఎత్తిపోతల పథకం_మారెళ్ళ పాడు ఎత్తిపోతల ప్రాజెక్టు ను BRS పార్టీ నాయకులు సోమవారం నాడు సందర్శించారు.

సందర్భంగా వారు మాట్లాడుతూ, మొదటి పంప్‌హౌస్ మోటార్లను ప్రారంభించి ఖమ్మం జిల్లాలోని పంటలకు చివరి తడి నీళ్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో, అదే మండలంలోని మారెళ్లపాడు మోటార్లను ఎందుకు ప్రారంభించడం లేదని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ప్రశ్నించారు.

సీతారామ ప్రాజెక్ట్ కు అనుమతులు ఫుల్...

మారెళ్లపాడుకు అనుమతులు నిల్!

సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటిని ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ప్రభుత్వం ఉత్సాహం చూపుతుంటే, మారెళ్లపాడు మోటార్లను మాత్రం మరమ్మతుల పేరుతో నిలిపివేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయింది స్థానిక రైతులేనని, త్యాగాలు చేసింది ఈ ప్రాంత ప్రజలేనని, కానీ సాగునీరు మాత్రం ఇతర ప్రాంతాలకు తరలించడం స్థానిక రైతులకు అన్యాయం చేయడమేనని ఆయన పేర్కొన్నారు.

ఎల్‌నినో ప్రభావం ఉందని, తాగునీటి అవసరాలు ఉన్నాయని చెబుతూ దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేసి నీటి వినియోగంపై ఆంక్షలు విధిస్తున్న ప్రభుత్వం, ఖమ్మం జిల్లా పంటలకు నీళ్లు తరలించే విషయంలో మాత్రం ఎల్‌నినో ప్రభావం కనిపించడం లేదా అని ప్రశ్నించారు.ఖమ్మం జిల్లాతో పొత్తు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎప్పుడూ నష్టమే... జిల్లాలు వేరైనా ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అన్ని రంగాల్లో ప్రభావితం చేస్తూ, ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సహజ వనరుల ద్వారా రావాల్సిన ప్రయోజనాలు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మన జిల్లాలో ఉన్న నీరు, ఇసుక, బొగ్గు, పరిశ్రమల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్, అణు విద్యుత్, నీరు, పేపర్ పరిశ్రమలు తదితర వనరుల ద్వారా మన ప్రాంతానికి రావాల్సిన ఆదాయం, అభివృద్ధి ప్రయోజనాలు స్థానిక ప్రజలకు పూర్తిస్థాయిలో అందడం లేదని విమర్శించారు.

రాజకీయంగా కూడా ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదని, ఖమ్మం జిల్లా రాజకీయ ఆధిపత్యం కారణంగా మన ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగుతోందని ఆయన ఆరోపించారు.

ఇకనైనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రయోజనాల విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని, జిల్లా హక్కులు, నిధులు, నియామకాలు, నీటి వాటా విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు.

మారెళ్లపాడు మున్నాళ్ల ముచ్చటేనా?

మారెళ్లపాడు మోటార్లను వెంటనే ప్రారంభించి స్థానిక రైతులకు రబీ పంటలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.తుమ్మల చెరువు ఆయకట్టుకు రబీ సాగు కోసం నీళ్లు అందించాల్సిందేనని స్పష్టం చేశారు. స్థానిక రైతులు వ్యవసాయం చేసుకునే పరిస్థితి లేకుండా చేయడం దారుణమని పేర్కొన్నారు.ఖమ్మం జిల్లా మంత్రులు నీళ్లు, నిధులు తరలించుకుపోతుంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. జిల్లా ప్రయోజనాల కోసం, స్థానిక రైతుల హక్కుల కోసం ప్రజాప్రతినిధులు ఎందుకు గొంతు విప్పడం లేదని నిలదీశారు.

మోటార్లు ఆన్ చేయకపోతే సీతారామ పంప్‌హౌస్ ముట్టడి!

మారెళ్లపాడు మోటార్లను వెంటనే ఆన్ చేసి స్థానిక రైతులకు సాగునీరు అందించకపోతే రైతులతో కలిసి సీతారామ పంప్‌హౌస్‌ను ముట్టడిస్తామని మర్రి మల్లారెడ్డి హెచ్చరించారు. అవసరమైతే రైతులతో కలిసి సీతారామ మోటార్లను బంద్ చేయించే స్థాయిలో ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నీళ్లు, నిధులు, సహజ వనరుల పై ఈ ప్రాంత ప్రజలకు హక్కు ఉందని, స్థానిక రైతులకు సాగునీటి విషయంలో న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, అదేవిధంగా రిపేర్ లో ఉన్న మోటార్లను త్వరగా పూర్తిచేసి మరల పాడు మోటర్లు ఆన్ చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల అతి త్వరలోనే సీతారామ పంప్ హౌస్ ని పెద్ద ఎత్తున స్థానిక రైతాంగంతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మరి మల్లారెడ్డి,సీనియర్ నాయకులు దైదా నారాయణరెడ్డి, ఈదర సత్యనారాయణ,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,చిలకా వెంకటరామయ్య,గొల్లగూడెం సర్పంచ్ కోండ్రు సోమయ్యఉప సర్పంచ్ బొల్లినేని గణేష్, మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దాల రామకృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడుఉపసర్పంచ్ చల్లా రాజేష్, మండల యువజన మరియు మైనారిటీ నాయకుడు నజీర్ సోను,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు గజ్జి లోహిత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



కరాటే కదనరంగంలో త్రివేణి విద్యార్థుల వీర విహారం.. పతకాల పంట!

- **ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలతో సత్తా కటా, టీమ్ వెపన్ కటా, కుమిటే విభాగాల్లో విజయాలు.. విజేతలకు డైరెక్టర్ అభినందనలు**

ఖమ్మం ప్రతినిధి ,నవంబర్ 23(భద్రాద్రిన్యూస్):

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో త్రివేణి టాలెంట్ స్కూల్, ఖమ్మం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయాల బావుటా ఎగురవేశారు. ఖమ్మంలోని ఉర్దూఘర్ షాదీఖానాలో నవంబర్ 22న నిర్వహించిన WFSKO ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్-2026 పోటీల్లో పలు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకుని పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.

టీమ్ వెపన్ కటా విభాగంలో ప్రథమ స్థానం: బి. కీర్తన, ఎ. యోగిత, పి. హర్షిత ప్రథమ స్థానాన్ని సాధించి విజేతలుగా నిలిచారు.

టీమ్ కటా విభాగంలో: బి. ఆరాధ్య ప్రథమ స్థానం సాధించగా, ఎ. యోగిత, టి. శ్రీతిక ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు.

ఇండివిడ్యువల్ కటా విభాగంలో: ఎన్. భవిష్య, పి. బెనోని ప్రథమ స్థానాలు సాధించగా, బి. యువతేజ శ్రీ, డి. విఘ్నేశ్వర్ రెడ్డి ద్వితీయ స్థానాల్లో నిలిచారు.కుమిటే విభాగంలో: డి. విఘ్నేశ్వర్ రెడ్డి, పి. చారిత్ జోయెల్, జె. జస్వంత్ ప్రథమ స్థానాలు సాధించి తమ పోరాట పటిమను చాటుకున్నారు.

విద్యార్థుల విజయాలపై త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తూ విజేతలను అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు కరాటేలో శిక్షణ అందించిన కోచ్ వీరన్నను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీకృష్ణ, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.



కుల ధ్రువీకరణ పై విచారణకు డిమాండ్

- **ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా**

భద్రాద్రి న్యూస్ దుమ్ముగూడెం

పర్ణశాల గ్రామపంచాయతీ నాలుగో వార్డ్ లో వార్డు మెంబర్ గా పోటీ చేసిన చాట్ల మిత్ర అను వ్యక్తి క్యాష్ సర్టిఫికెట్ పై పూర్తిస్థాయి విచారణ చేసి ఆ రిపోర్టును పంపాలని ముఖ్య కార్యనిర్వాన అధికారి ఇచ్చినా మండల పంచాయతీరాజ్ అధికారి విచారణ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆదివాసి గిరిజన సంక్షేమ పరిషత్ ఆరోపించింది. ఈ మేరకు సోమవారం ధర్నా నిర్వహించారు

అధికారులు తప్పుడు పద్ధతుల్లో కుల ధ్రువీకరణ పత్రాలు ఇష్టం వచ్చినట్టు గిరిజనేతరులకు ఇవ్వడం వల్ల నిజమైన ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు

ఈ విషయంపై తక్షణమే స్పందించి మండల పంచాయతీరాజ్ అధికారి పూర్తి విచారణ చేసి ఈ యొక్క రిపోర్టును ముఖ్య కార్యనిర్వాన అధికారి ప్రజాపరిషత్ భద్రాద్రి కొత్తగూడెంకు తక్షణమే రిపోర్టు చేయాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి జిల్లా అధ్యక్షులు సోందే మల్లు దొర. మండల అధ్యక్షులు కొరస రామచంద్రయ్య. ఉపాధ్యక్షులు కురసం సీతయ్య. మండల ప్రధాన కార్యదర్శి మట్ట లింగమూర్తి. సర్పంచ్ కొరశదుర్గమ్మ. మడకం సమ్మక్క. జిల్లా ఉపాధ్యక్షులు కురసం రవి. ఉప సర్పంచ్ వాగే శ్రీధర్. సవలం భద్రయ్య. కొమరం గజేందర్. అద్దం విజయలక్ష్మి. కల్లూరి బాలు. మడకం నాగేశ్వరరావు. పెనుబల్లి సంటి. కొమరం. కొమరం శంకర్ తదితరులు పాల్గొన్నారు

